**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.23-07-2018.**

# పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన కేసులో నిందితునకు జరిమాన

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో 2016వ సంవత్సరంలో **నమోదైన క్రైం.నెం.99/2016 సెక్షన్ 332 రెడ్ విత్ 34 ఐ.పి.సి** కేసులో నిందితుడైన విజయవాడ, విధ్యాదరపురానికి చెందిన గుండ్రపు హరిబాబు(51)26వ డివిజన్ కార్పోరేటర్‌కు, ఈ రోజు అనగా ది.23.07.2018న ఛీప్ మెట్రోపాలిటన్ మెజిస్టేట్ కోర్టులో నేరం ఋజువైనందున రూ.5,000/- జరిమాన విదించడం జరిగింది.

విచారణలో...విజయవాడ, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరధిలో వన్‌టౌన్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పాగోలు నాగరుజు, హోంమ్‌గార్డు-1072, ది.06.06.2016వ తేది ఉదయం 8 గంటలకు గొల్లపూడి టోల్ గేట్ వద్ద డ్యూటీ నిర్వహిస్తు ఫ్లైఓవర్ పనులు నిమిత్త టోల్ గేట్ నుండి కుమ్మరి పాలెం వైపు ఎటువంటి వాహనాలను అనుతించకుండా చూచు నిమిత్తం డ్యూటి నిర్వహిస్తున్న హోంమ్‌గార్డును పై నిందితుడు అయిన 26వ డివిజన్ కార్పోరేటర్ తన యాక్టివా ఎపి16సిఎల్3981 నెంబరు గల బైకుపై వచ్చి డ్యూటిలో ఉన్న హోంగార్డుపై దౌర్జన్యం చేసి తన విధులకు ఆటంక పరిచి చేతులతో ఇష్టం వచ్చినట్లు కొట్టి అడ్డు వచ్చిన సెక్యురిటి సిబ్బందిని కూడా కొట్టడం జరిగింది. ఈ క్రమంలో హోంమ్‌గార్డు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యదు మేరకు వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వెంకటేశ్వర రావు గారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, విధ్యాదరపురానికి చెందిన గుండ్రపు హరిబాబు(51) 26వ డివిజన్ కార్పోరేటర్‌పై కేసు నిరూపించ బడటంతో, ఛీప్ మెట్రోపాలిటన్ మెజిస్టేట్ కోర్టు జడ్జి శ్రీ జి.భూపాల్ రెడ్డి గారు ఈ రోజు అనగా ది.23.07.2018న నిందితునకు రూ.5,000/- జరిమాన విదించడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున కుమారి సత్యవాణి గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 12 మంది సాక్షులను విచారించడం జరిగింది.

---xx---